# అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి ఆశీర్వదించండి

**మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**

**బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి చౌటుప్పల్ మండలంలో ఎన్నికల ప్రచారం**



చౌటుప్పల్ రూరల్ : దేవలమ్మ నాగారం రోడ్‌షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పక్కన బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి

చౌటుప్పల్‌రూరల్, నవంబర్ 27 : నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగాలంటే తానను మరోసారి ఆశీర్వదించాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పీపల్‌పహడ్, దేవలమ్మనాగారం, కోయ్యలగూడెం, ఎల్లంబాయి, మల్కాపురం, తూఫ్రాన్‌పేట గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఆయనకు కోలాటలతో బోనాలతో ప్రజలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నిరంతరం అభివృద్ధిని పరుగులు పెట్టించే మీ సేవకుడు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కావాల్నో లేక ప్రజలు ఇచ్చే అధికారాన్ని కాంట్రాక్టుల కోసం అమ్ముకునే కాంగ్రెస్ స్వార్థ పరుడు కావాల్నో ప్రజలు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఉప ఎన్నికల తరువాత కేవలం ఏడాది కాలంలో రూ. 570 కోట్లతో పనులను ప్రారంభించాం దాదాపు అన్నిరకాల పనులు పూర్తి చేశాం. మరికొన్ని కొనసాగుతున్నాయి.వాటిని కూడా పూర్తి చేయడానికి అవకాశం ఇవ్వమని అందుకు కారు గుర్తుకు ఓటు వేయమని కోరారు. సీఎం కేసీఆర్ అందించే సంక్షేమ పథకాలకు తోడు మరికొన్ని నూతన పథకాలు సౌభాగ్యలక్ష్మి, రూ.400 గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్ల పెంపు, రైతు బంధు పెంపు లాంటి పథకాలు కొనసాగాలంటే మరోసారి సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడానికి మునుగోడు నియోజకవర్గంలో కారు గుర్తుకు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ నాయకురాలు పాల్వాయి స్రవంతి మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గంతో రాజగోపాల్‌రెడ్డి సొంత స్వార్థం కోసం పార్టీలు మారుతూ ఎమ్మెల్యే పదవిని అమ్ముకోని కాంట్రాక్టులను తెచ్చుకుంటున్నాడు తప్ప గ్రామాల్లో ఏ అభివృద్ధి పనులు చేశాడో చెప్పలేక పోతున్నాడని అన్నారు. అలాంటి వ్యక్తిని ప్రజలు నమ్మవద్దని, నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పనులు చేసే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో చౌటుప్పల మాజీ జడ్పీటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గిర్కాటి నిరంజన్‌గౌడ్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరికలు**

మండలంలోని ఎల్లగిరి గ్రామానికి చెందిన 6వ వార్డు సభ్యురాలు కొత్త సంతోష బీఆర్ఎస్‌లో చేరారు. ఆమెకు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అలాగే దేవలమ్మ నాగారం, దండు మల్కాపురం గ్రామాల్లో కాంగ్రెస్‌కు చెందిన యువకులు పాల్వాయి స్రవంతి సమక్షంలో సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎల్లగిరి సర్పంచ్ రిక్కల ఇందిరా సత్తిరెడ్డి, బీఆర్ఎస్ ఖైతాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటేశం పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని సరంపేట, లెంకలపల్లి, దామెరభీమనపల్లి, వట్టిపల్లి, తమ్మడపల్లి గ్రామాల నుంచి 100మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు వీసం సుందర్ తదితరులు ఉన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జెల్లా మార్కండేయులు, మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్, ఎంపీటీసీలు గండికోట రాజమణిహకృష్ణ, శిలువేరు విష్ణు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఐతగోని వెంకటయ్య గౌడ్ పాల్గొన్నారు.



చౌటుప్పల్ రూరల్ : దండు మల్కాపురంలో భారీ స్థాయిలో రోడ్‌షోలో పాల్గొన్న గ్రామ ప్రజలు

# బీఆర్ఎస్‌తోనే మునుగోడుకు బంగారు భవిత

- నమస్తే తెలంగాణలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చండూరు, నవంబర్ 27 : బీఆర్ఎస్ గెలిస్తేనే మునుగోడుకు బంగారు భవిష్యత్ ఉంటుందని, ఈ నెల 30 జరుగనున్న ఎన్నికల్లో ప్రజలు మరోసారి తనకు పట్టం కట్టబోతున్నారని బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుంచి నియోజకవర్గంలో అభివృద్ధి ప్రారంభమైందని స్పష్టం చేశారు. తాను నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టబోయే పనుల గురించి నమస్తే తెలంగాణ తో సోమవారం ఆయన మాట్లాడారు

2014 నుంచి 2018 వరకు అనేక పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. ఉప ఎన్నిక తర్వాత సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో నియోజకవర్గంలో రూ. 571 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. అందులో కొన్ని పూర్తి కాగా మరికొన్ని పురోగతి ఉన్నాయి. నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి తనకు ఇంకో అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

**ఎమ్మెల్యే కూసుకుంట్ల : మళ్లీ గెలిచిన తర్వాత ఏం చేస్తారు..?**

ప్రజల కోరిక మేరకు మునుగోడును మున్సిపాలిటీగా మారుస్తాను. సంస్థాన్ నారాయణపురం మండలాన్ని హెచ్ఎండీఏ పరిధిలోకి తీసుకొస్తాను. నాంపల్లి ఇండస్ట్రీయల్ కారిడార్, పసునూర్‌ను మండల కేంద్రంగా మార్చడానికి కృషి చేస్తాను. శివన్నగూడెం, లక్ష్మణాపురం ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాను.

**ఎమ్మెల్యే కూసుకుంట్ల : ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనులు ఏమిటి..?**

2014 నుంచి నేటి వరకు తాను ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఆరేండ్లలో 3,945.44 కోట్ల నిధులతోఅభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాను. రూ.1,480 కోట్లతో శివన్నగూడెం రిజర్వాయర్, రూ. 495 కోట్లతో లక్ష్మణాపురం ప్రాజెక్టు పనులు చేపట్టాను పురోగతి ఉన్నాయి. రూ.102.9 కోట్లతో పిల్లాయిపల్లి కాల్వకు మరమ్మతు, రూ.113 కోట్లతో మిషన్ భగీరథ పనులు, రూ. 216 కోట్లతో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్మాణం, రూ. 3 కోట్లతో మర్రిగూడ మండలంలో 30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేశాను. చౌటుప్పల్‌లో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్తు సమస్య తీర్చేందుకు 52 కోట్లతో విద్యుత్తు కేంద్రాల ఏర్పాటు, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల పునరుద్ధరీకరణ పనులు చేపట్టాను. రూ. 52 కోట్లతో సర్వేలు గురుకుల పాఠశాలను అభివృద్ధి చేశారు

**ఎమ్మెల్యే కూసుకుంట్ల : ఉప ఎన్నికల తర్వాత రూ. 571 కోట్లతో అభివృద్ధి పనులు**

ఉప ఎన్నికలో తాను గెలిచాక నియోజకవర్గంలో రూ. 571 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. సమయం మూరెడు, నిధులు బారెడు ఉండడంతో ఉదయం 7 గంటల నుంచే గ్రామాల్లోకి వెళ్లాను. శక్తి వంచన లేకుండా అభివృద్ధిని పరుగులు తీయించాను. ఇందులో రోడ్లు, పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వ భవనాల నిర్మాణం, గ్రామాల్లో మౌలిక వసతులు, సీసీ రోడ్ల పనులు చేపట్టాను. ఇచ్చిన మాట ప్రకారం చండూరును రెవెన్యూ డివిజన్‌గా మార్చాం.

**ఎమ్మెల్యే : మున్సిపాలిటీలో ఏ మేర అభివృద్ధి చేశారు?**

నియోజకవర్గంలోని చౌటుప్పల్,చండూరు మున్సిపాలిటీలు నూతనంగా ఏర్పాటు చేయడంతో పాటు వాటి అభివృద్ధికి కూడా అనేక నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. చౌటుప్పల మున్సిపాలిటీలో వంద పడకల ఆస్పత్రి, నారాయణపురం వైపు రోడ్డు విస్తరణ పనులతో పాటు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు, డ్రైనేజీలు, తాగు నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాలను కల్పించాను. చండూరు మున్సిపాలిటీలో రూ.30 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు, రూ. 6 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టాను. మౌలిక వసతుల కల్పనలో భాగంగా మరో రూ.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు పురోగతిలో ఉన్నాయి.

**ప్రచారానికి స్పందన ఎలా ఉంది?**

బీఆర్ఎస్ ప్రచారానికి ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు, సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలు స్వాగతిస్తున్నారు.

# ఎమ్మెల్యే కూసుకుంట్లకు మద్దతుగా బీఆర్ఎస్ ప్రచారం



చౌటుప్పల్: ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల సతీమణి,కూతురు,కోడలు



గట్టుప్పల్ : అంతంపేటలో నమూనా బ్యాలెట్ చూపిస్తూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గట్టుప్పల్, నవంబర్ 27 : బీఆర్ఎస్ మునుగోడు అభ్యర్థి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా మండలంలోని అంతంపేటలో బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలంతా కారుగుర్తుపై ఓట్లు వేసి మద్దతు తెలపాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాదగోని శేఖర్, ఎంపీటీసీ నేనావత్ బంతిలాల్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఐతరాజు హనుమంతు, బీఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు సందీప్ పాల్గొన్నారు.



మర్రిగూడ : తమ్మడపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మర్రిగూడ : మండలంలోని తమ్మడపల్లిలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గండికోట రాజమణిహరికృష్ణ,మాజీ సర్పంచ్ అయిలీ లక్ష్మీనర్సింహ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ మల్గిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు మహ్మద్ అబ్దుల్ రజాక్,ఉపాధ్యక్షుడు యంజాల యాదగిరి, ప్రధాన కార్యదర్శి వెంకటాచారి పాల్గొన్నారు.

చౌటుప్పల్ :చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లి గ్రామంలోని పలు వార్డుల్లో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సతీమణి అరుణ, కుమార్తె రమ్య, కోడలు స్రవంతి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మున్సిపాలిటీపరిధిలో చేసిన అభివృద్ధిని వారు గుర్తు చేశారు. అంతేకాకుండా సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఆలె నాగరాజు, మాజీ సర్పంచ్‌లు ముటుకుల్లోజు దయాకరాచారి, పాశం సంజయ్‌బాబు, నాయకులు కొయ్యడ శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు



నాంపల్లి: గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి



చండూరు : పాల్వాయి స్రవంతి రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

నాంపల్లి, నవంబర్ 27 :మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుడపు నర్సింహారావు, సర్పంచ్ జెల్లాల యాదమ్మా సైదులు, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాంపల్లి నాగరాజు, మేకల శ్రీనివాస్ రెడ్డి ,ఒంటెద్దు సత్తిరెడ్డి, ఎదళ్ల సుందర్, పర్వతాలు, క్రాంతి పాల్గొన్నారు.

చండూరు: మండల పరిధిలోని బంగారిగడ్డ, ఇడికూడ, చండూరు పట్టణానికి చెందిన 50 మంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మంచుకొండ కీర్తి సంజయ్, నాయకులు పన్నాల లింగయ్య యాదవ్, కట్టా అంజయ్య, బొమ్మరబోయిన వెంకటేశం, రాపోలు నారాయణ, ఇరిగి శంకర్, శ్రీహరి, రవితేజ, శ్యామ్ ఉన్నారు.